క్లుప్తంగా

నేడు 'మన ఊరికి మన శివన్న'

కురిచేడు: మన ఊరికి మన శివన్న కార్యక్రమం మంగళవారం సాయంత్రం మండలంలోని పొట్లపాడులో నిర్వహించనున్నట్లు జేసీఎస్ కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

కామూరిని కలిసిన ఎమ్మెల్యే కేపీ


కామూరితో ఎమ్మెల్యే కేపీ

కొమరోలు: గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణరెడ్డిని గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొమరోలులోని కామూరి రమణారెడ్డి నివాసంలో స్థానిక రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి నాగార్జునరెడ్డిని పరిచయం చేసుకున్నారు. ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, సర్పంచ్‌లు హటేల్ పీరా, రమణరెడ్డి, నాయకులు రామనారాయణరెడ్డి, అక్కి పుల్లారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

శేష వాహనంపై వేణుగోపాలుడు

తర్లుపాడు: బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారు సోమవారం శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కాగా ఆదివారం రాత్రి స్వామివారు సింహ వాహనంపై దర్శనమిచ్చారు. ఈఓ చెన్నకేశవరెడ్డి, ధర్మకర్త విజయ భాస్కర్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గురుకులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి


వివరాలు తెలుపుతున్న ప్రిన్సిపాల్ బలరామిరెడ్డి

బేస్తవారిపేట: అర్ధవీడు ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియేట్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బి.బలరామిరెడ్డి తెలిపారు. ఐదో తరగతిలో 80 సీట్లలో 70 ఎస్సీ, ఎస్టీ 5, బీసీ 4, ఇతరులకు 1, ఇంటర్మీడియేట్‌లో సీఈసీ 40 సీట్లు, ఎంఈసీలో 40 సీట్లలో, ఎస్సీ 75 శాతం, బీసీ 12, ఎస్టీ 6, బీసీ 5, ఇతరులు 2 శాతం సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఈ నెల 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 3వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాలకు సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను సంప్రదించాలని కోరారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

పొదిలి: నిరుద్యోగ యువతీయువకులకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్య శిక్షణ తరగతులను సోమవారం ఈఓఆర్డీ కృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. నీసబర్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎస్‌టెక్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకులు జి.సుమలత మాట్లాడుతూ.. చదువు మధ్యలో మానేసిన వారు, చిన్న వ్యాపారులు కూడా అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్ అకాడమీ డైరెక్టర్ ఎస్.నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి ఎంపీడీఓకు సన్మానం


ఎంపీడీఓ గౌసియాను సన్మానిస్తున్న సిబ్బంది

పొదిలి రూరల్: పొదిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్‌కే గౌసియా బేగం ఇటీవల బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆమెను స్థానిక కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. సీనియర్ అసిస్టెంట్ నలతిమ్మ శ్రీనివాసులు రెడ్డి, సూపరింటెండెంట్ పద్మావతి, టైపిస్టు శ్రీలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ ప్రసూన, శ్రీలేఖ తదితరులు ఉన్నారు.

అమృత్ భారత్ స్కీమ్‌తో రైల్వేస్టేషన్ అభివృద్ధి

కంభం: అమృత్ భారత్ స్కీమ్‌లో భాగంగా కంభం రైల్వేస్టేషన్ ఎంపికవడంతో రైల్వేస్టేషన్ అభివృద్ధి చెందబోతోందని కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య అన్నారు. రూ.11.70 కోట్ల వ్యయంతో కంభం రైల్వేస్టేషన్ అభివృద్ధి చేయనున్నారని, అందులో భాగంగా రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం, ప్రయాణ ప్రాంగణం, ట్రాఫిక్ వసతులు, వెయిటింగ్ గదులు, ప్రయాణికులకు అనువుగా ఉండే సమాచార సూచికలు, ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా పథకాన్ని ప్రధానమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించగా కంభం రైల్వే స్టేషన్‌లో లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. బీజేపీ నాయకులు మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్, శ్రీను, పార్థసారథి, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవా సైనికులు వలంటీర్లు


కొనకనమిట్లలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అన్నా


అన్నా, ఉడుములను సన్మానిస్తున్న నాయకులు

- వలంటీర్లకు పురస్కారాలు అందించిన ఎమ్మెల్యే అన్నా

కొనకనమిట్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ వలంటీర్లు నిస్వార్థ సేవా సైనికులని వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కొనియాడారు. సోమవారం స్థానిక బీసీ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలిసి అన్నా పాల్గొని మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వంలోని జన్మభూమి కమిటీల మాదిరిగా కాకుండా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే భాగ్యాన్ని వలంటీర్లకు జగనన్న కల్పించారన్నారు. వలంటీర్ల సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గౌరవ వేతనంతోపాటు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్రలను ఎంపిక చేసి నగదు బహుమతిని ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం మండల ఉత్తమ వలంటీర్ కోటపాటి బ్రహ్మారెడ్డితోపాటు వివిధ గ్రామాల వలంటీర్లకు ఎమ్మెల్యే అన్నా, మాజీ ఎమ్మెల్యే ఉడుముల చేతులమీదుగా పురస్కారాలు అందించి సన్మానించారు. ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిపించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉన్నామని మళ్లీ జగనన్న గెలుపునకు కృషి చేస్తామని వలంటీర్లు పేర్కొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేలలా అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నా స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని, అందరు కలిసికట్టుగా తన విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పార్టీ యువత ఆధ్వర్యంలో అన్నా, ఉడుములను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జనార్దన్, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, వైస్ ఎంపీపీలు మెట్టు వెంకటరెడ్డి, గొంగటి జెనీఫా, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మాజీ మండల పార్టీ కన్వీనర్ రాచమళ్ల వెంకటరామిరెడ్డి, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, దివ్యాంగుల విభాగం కన్వీనర్ నుసుం బాలచంద్రుడు, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, పార్టీ నాయకులు పునుగోటి కొండారెడ్డి, యక్కంటి తిరుపతిరెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, సీసీకేఆర్ శ్రీను, ఆర్యవైశ్య సంఘ నాయకులు గోనుగుంట్ల శ్రీనివాసులు, గర్రె శ్రీనివాసులు, గ్రామ వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించే వారధి వలంటీర్

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి డాక్టర్ శివప్రసాదరెడ్డి

దొనకొండ: ముఖ్యమంత్రిగా జగన్ లాంటి నాయకుడు మనకు ఎల్లప్పుడూ ఉండాలని, అలాంటి నాయకుడు పరిపాలనలో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించేందుకు వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని, అలాంటి వలంటీరే ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటి వారని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వలంటీర్‌ల వందనం కార్యక్రమం ఎంపీడీఓ వి.వసంతరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివన్న, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డిలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, దివంగత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివన్న మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టని వలంటీర్ వ్యవస్థ మన రాష్ట్రంలో మన జగనన్న ప్రవేశ పెట్టి పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. జగనన్న ఎప్పుడూ ముఖ్యమంత్రిగా ఉండాలని, అప్పుడే కుల, మతాలకు సంబంధం లేకుండా పరిపాలన సాగి పోతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పండించిన మిర్చి, పొగాకుకు దళారుల వ్యవస్థ లేకుండా నాణ్యమైన ధర లభిస్తుందని, దీంతో రైతులకు జగనన్నపై నమ్మకం పెరిగిందని గుర్తు చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన బాబు అమరావతిని సింగపూర్ చేస్తానని అబద్ధాలు చెప్పటంతో ప్రజలు గద్దె దింపారని ఎద్దేవా చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ వాన వచ్చినా, వరద వచ్చినా జగన్ సైనికులు వలంటీర్‌లు మాత్రమేనని, ఆయన పెట్టిన పథకాలు ప్రజలకు దరి చేర్చుతున్నారన్నారు. మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నా బిడ్డ శివన్నను మీరు అన్నా.. అంటారో? తమ్ముడు అంటారో? మీ ఇంటి వద్దకు పంపిస్తున్నానని, మీరు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వెంకాయమ్మ పిలుపునిచ్చారు. అనంతరం మండలంలో సేవా రత్న కింద ఎంపికైన రోశయ్య, దేవిలాల్, స్వరాజ్ కుమారి, మనోజ్‌ప్రభాకర్, శివయ్యలను బూచేపల్లి వెంకాయమ్మ, శివన్న సన్మానించి సేవా రత్న పథకం అందజేశారు. బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి ట్రస్ట్ ద్వారా వలంటీర్‌లకు రూ.5 లక్షలు ప్రమాద బీమా కల్పించినట్లు శివన్న తెలిపారు. మండల ఇన్‌చార్జి కాపా రమణరెడ్డి, బూచేపల్లి నందిని, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, ఎంఎల్‌ఓ మార్టిన్, కాలూరి రమణయ్య, కోఆప్షన్ షేక్ గఫార్, ఎంపీటీసీలు గుంటు అమ్మాజీ అజయ్, బండారు రాజు, తాళ్లూరి లక్ష్మీ నగేష్, కసిబిసి నాగరాజు, గొంగటి పోలిరెడ్డి, పత్తికొండ వెంకట సుబ్బయ్య, వెన్నపూస చెంచిరెడ్డి, చీరాల ఇశ్రాయేలు, ఐలూరి శ్రీనివాసరెడ్డి, పాతకోట కోటిరెడ్డి, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, పిల్లి ఓబులరెడ్డి, గుమ్మా వెంకటేశ్వర్లు, డి.చెంచిరెడ్డి, కోట్ల రమణారెడ్డి, వజ్రగిరి సాలోమన్‌రాజు, రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వీరపనేని చెన్నయ్య, విప్పర్ల చిన్న మల్లయ్య, మోషే, తాటిగిరి మదన్, పిక్కిలి అంకయ్య, దోలా చంద్రా, ఎబ్బిలి యర్రయ్య యాదవ్ పాల్గొన్నారు.


వలంటీర్లను సన్మానిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

వలంటీర్ల ధైర్యం ప్రశంసనీయం


వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

బేస్తవారిపేట: గత ప్రభుత్వంలో పింఛన్ కావాలంటే కోటా పద్ధతి ఉండేదని, జన్మభూమి కమిటీ సభ్యులను ప్రసన్నం చేసుకుంటేనే పింఛన్ వచ్చేదని, నేటి ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. 30–35 సంక్షేమ పథకాలు అర్హత ఉంటే పార్టీలకు అతీతంగా అందించడంతో వలంటీర్లు ధైర్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నట్లుగా అరకొరగా ఇచ్చే పరిస్థితి ఉంటే ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందో ఒకసారి ఆలోచన చేయాలని కోరారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి సేవలు అందించిన వలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు. యువతను ప్రోత్సహిస్తూ 1.36 లక్షల సచివాలయ ఉద్యోగాలు కల్పించారన్నారు. దీనికి అనుబంధంగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇంత మంచి ప్రభుత్వాన్ని, చేసిన సేవలను ప్రతి గడప వద్దకు వెళ్లి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పంచాయతీల వారీగా వలంటీర్లకు శాలువాలతో సన్మానం చేశారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, ఎంపీడీఓ పార్వతి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

12 నుంచి లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో శ్రీదేవీ భూదేవీ సమేత అమలక లక్ష్మీనారాయణస్వామి(వెంకచ్చమ్మ గుడి) 61వ హరేరామ నామ సప్తాహక బ్రహ్మోత్సవాలు మార్చి 12 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ డీవీ కృష్ణారెడ్డి, పి.చెంచయ్య తెలిపారు. సోమవారం ఆలయంలో బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోశాధికారి వై.వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, యోగిరెడ్డి, వెంకటరెడ్డి, గుంటక సుబ్బారెడ్డి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

శిశువు దశ నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ

పొదిలి: శిశువు దశ నుంచే వారి వృద్ధి, ఆరోగ్యంపై అంగన్‌వాడీ కేంద్రాలు శ్రద్ధ వహిస్తాయని సీడీపీఓ సుధామారుతి చెప్పారు. సోమవారం పిల్లల హెల్త్ కార్డులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా సుధామారుతి మాట్లాడుతూ.. ఆరేళ్లలోపు వయసు వరకు పిల్లల బరువు, ఎత్తు, వృద్ధి, వారి ఆరోగ్య స్థితి వివరాలను కార్డులో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం బాగోలేనపుడు డాక్టర్ వద్దకు వెళ్లే సమయంలో కార్డు తీసుకెళ్లడం ద్వారా వారి ఆరోగ్య స్థితిపై వైద్యులకు అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం కార్యకర్తలకు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సావిత్రి, సుభాషిణి, ప్రసన్న, సరిత తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

తాళ్లూరు (ముండ్లమూరు): ప్రతి విద్యార్థి కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీఎం శ్రీధర్ అన్నారు. స్థానిక కళాశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకోవాలన్నారు. రానున్న పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లెక్చరర్లు గురవయ్య, పార్వతిబాయి, కోటేశ్వరరావు, లలిత, లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

బీపీ మిషన్‌ల పంపిణీ

దర్శి: లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో దర్శి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.12 వేల విలువైన 5 బీపీ మిషన్‌లు పంపిణీ చేశారు. చార్టెడ్ లయన్ ప్రెసిడెంట్ తమ్మవరపు ఫణిబాబు, సెక్రటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తా, ట్రెజరర్ గుడిపాటి అశోక్‌ల చేతుల మీదుగా బీపీ మిషన్‌లను స్థానిక ఆస్పత్రిలో సూపరింటెండెంట్ ఆంజనేయులుకు అందజేశారు. సంఘ సేవకుడు జీవీ రత్నం, జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, గైడింగ్ బూదాటి ఆంజనేయులు, క్లబ్ సభ్యులు పి.కృష్ణారెడ్డి, వై.పెద్ద నరసారెడ్డి, వైద్యులు సుమన్ పాల్గొన్నారు.

నేటి నుంచి సువార్త సభలు

పెద్దదోర్నాల: మండల కేంద్రంలో నేటి నుంచి కల్వరి ప్రసన్నత మినిస్ట్రీస్ రక్షణ సువార్త సభలు నిర్వహించనున్నట్లు జీసస్ హీలింగ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు పాస్టర్ ఏసన్న తెలిపారు. ఈ సభలను 27, 28, 29 తేదీల్లో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు జీసస్ హీలింగ్ టెంపుల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విశాఖపట్నానికి చెందిన వాక్యోపదేశకులు బ్రదర్ తాజుద్దీన్, పాస్టర్ సాయిలన్న, పాస్టర్ పాల్ కిశోర్ తదితరులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. క్రైస్తవ సోదరులు భారీగా పాల్గొని సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చలివేంద్రం ఏర్పాటు

కంభం: నిత్యం రద్దీగా ఉండే కందులాపురం కూడలిలో ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయని ఎస్సై పులి రాజేష్ అన్నారు. స్థానిక కందులాపురం కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై ప్రారంభించారు. ఆటో డ్రైవర్లు వారికి వచ్చే కొద్దిపాటి సంపాదనలోనే ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేయడం వారి మంచితనానికి నిదర్శనమన్నారు. ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజనకు ధ్రువీకరణ పత్రాలివ్వండి

మార్కాపురం టౌన్: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనలో భాగంగా 18 రకాల చేతి వృత్తులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత జిరాక్స్ కాపీలను ఆయా సచివాలయాల పరిధిలో సిబ్బందికి అందించాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సోమవారం సూచించారు. ఈ పథకం కింద పట్టణంలో వివిధ సచివాలయాల పరిధిలో 2,468 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు నకలు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు పాసుబుక్ జిరాక్స్ కాపీలను సచివాలయంలోని వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంట్ సెక్రటరీకి అందజేయాలని సూచించారు.

నీటి సమస్య పరిష్కరిస్తాం

తర్లుపాడు: భూగర్భ జలాలు అడుగంటి బోరునుంచి నీరు రాకపోవడంతో గత కొన్నిరోజులుగా రైల్వేగేటు సమీపంలోని రజక బజారులో నీటి సమస్య ఏర్పడినట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ వెల్లడించారు. సోమవారం రైల్వేగేటు సమీపంలో కొందరు మహిళలు నీటికోసం నిరసన తెలియజేయడంతో అక్కడికి వెళ్లి సమస్యను వేగంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ పి.వరాలు స్పందిస్తూ.. గత 20 రోజుల క్రితం జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రజక కాలనీలో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీటి లభ్యత, ప్రెజర్ తక్కువ ఉన్న కారణంగా కుళాయిలకు నీరు అందడం లేదన్నారు. గత కొన్ని రోజులుగా అక్కడ పనిచేస్తున్న బోరులో భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి సరఫరా ఆగిందని చెప్పారు. రజక కాలనీలో 23 గృహాలు ఉన్నాయని, సమీపంలోని నాయుడుపల్లి చెరువులో ఒకటి లేదా రెండు రోజుల్లో బోరు వేసి నీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. తర్లుపాడులో ఎక్కడా నీటి సమస్య లేదని సర్పంచ్ స్పష్టం చేశారు.


మహిళల నుంచి అర్జీ తీసుకుంటున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

సిద్ధం విజయవంతానికి కృషి చేయాలి

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: మార్చి మూడో తేదీన మేదరమెట్ల హైవేలో జరిగే సిద్ధం సభను విజయవంతం చేసేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధమవ్వాలని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. అనంతరం సిద్ధం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కురుక్షేత్ర యుద్ధంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అర్జునుడిలా రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాలు, రైతులు అర్జునుడితో కలిసి నడిచేందుకు సిద్ధమయ్యారన్నారు. సభకు మూడు జిల్లాల నుంచి సుమారు 15 లక్షల మందికిపైగా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నాడు పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన దమ్మున్న సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు. ఐదేళ్ల పాలనలో కరోనా కష్టకాలం వచ్చినా వంకలు చెప్పకుండా చెప్పిన అన్నీ పథకాలు అమలు చేసిన ఘన చరిత్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజురీయింబర్స్‌మెంట్, 50 శాతం మహిళలకు రిజర్వేషన్, వంటి అమలులో సీఎం వైఎస్ జగన్ అభినందనీయుడన్నారు. పేదలకు అన్నీ పథకాలు అందాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. కాపా రమణారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్‌ఎం బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, మండల కన్వీనర్‌లు వెన్నపూస వెంకటరెడ్డి, తూము వెంకట సుబ్బారెడ్డి, బిజ్జం సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, ఎంపీపీలు సుధా అచ్చయ్య, సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, తాటికొండ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, యడమకంటి వెంకటేశ్వరరెడ్డి, కొరివి ముసలయ్య, బంకా నాగిరెడ్డి, జెడ్పీటీసీలు తాతపూడి రత్నరాజు, నుసుం నాగిరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, నెడ్‌కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు సైదా, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గంగయ్య, జేసీఎస్ కన్వీనర్‌లు బత్తినేని వెంకటేశ్వర్లు, ఎదురు కోటిరెడ్డి, మేరువ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీలు వీరగంధం కోటయ్య, గోళ్లపాటి మోషే, పోశం మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, దేవదానం, మాజీ కన్వీనర్‌లు సూదిదేవర అంజయ్య, కాకర్ల కృష్ణారెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘ మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, ఆంజనేయరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, పోశం జయసింహారవు, ముప్పూరి బ్రహ్మయ్య, శామ్యేల్, నుసుం ప్రతాప్‌రెడ్డి, రాచపూడి భాస్కర్ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

విభిన్న ప్రతిభావంతుల సేవా కేంద్రం ప్రారంభం

దొనకొండ: స్థానిక బస్టాండు సెంటర్‌లో బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి విభిన్న ప్రతిభావంతుల సేవా కేంద్రాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి శివప్రసాదరెడ్డి సోమవారం ప్రారంభించారు. దివ్యాంగుల మండల అధ్యక్షుడు మురికిపూడి వెంకటయ్య ఆధ్వర్యంలో వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించి బొకేలు అందజేశారు. తమ సేవా కేంద్రానికి కంప్యూటర్ కావాలని కోరగా స్పందించిన శివన్న అందజేస్తామని హామీ ఇచ్చారు. మీ పవిత్రమైన ఓటు ఫ్యాను గుర్తుపై వేసి తమను అఖండ మెజార్టీతో గెలిపించాలని దివ్యాంగులను శివన్న కోరారు. దగ్గుల బ్రహ్మారెడ్డి, మేకల ఆశీర్వాదం, శ్రీను, నరసయ్య, యోగయ్య, సుధాకర్, రాంబాబు, కాశయ్య, బ్రహ్మయ్య తమకు సహకారం అందించాలని శివన్నను కోరారు. అందులో ఒకరికి వీల్‌చైర్ అందిస్తామని శివన్న హామీ ఇచ్చారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌దేవానంద్, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, గుంటు అజయ్, ఆదిమూలపు ప్రభుదాసు, గోనె జాకోబు, దేవరాజ్, ఐనోలు నాగయ్య పాల్గొన్నారు.


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకాయమ్మ, శివన్న

స్పందన అర్జీలు పరిష్కరించండి

- సబ్ కలెక్టర్ రాహుల్ మీనా


సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నేతలు

మార్కాపురం టౌన్: ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా ఆదేశించారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి త్వరగా పరిష్కరించాలన్నారు. సీపీఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య, జి.బాలనాగయ్య, కోటేశ్వరరావు తదితరులు రైతు సమస్యలపై సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఏబీఎం ఆస్తులను వెంటనే క్రైస్తవులకు అప్పగించాలని బాప్టిస్టు ఫెలోషిప్ డైరెక్టర్ దేవానందం, న్యాయవాది చక్రవర్తి, పాస్టర్లు అబ్రహం కోరారు.

కష్టపడి చదివితే విజయం మీదే..


కృష్ణచైతన్యను సన్మానిస్తున్న సాధన ప్రతినిధులు

మార్కాపురం: విద్యార్థులు కష్టపడి చదివితే విజయం ఖాయమని కిట్స్ కళాశాల చైర్మన్ అన్నా కృష్ణచైతన్య పేర్కొన్నారు. సోమవారం మార్కాపురంలోని సాధనా జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలని, తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, ప్రత్యేక అతిథి ఎం.సుభాష్, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన ఇన్‌చార్జి కాశీనాథ్, బీజేపీ ఇన్‌చార్జి కృష్ణారావు, శాసనాల వీరబ్రహ్మం, జెడ్పీ హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.సుధాకర్, రవిచంద్రకుమార్ తదితరులు మాట్లాడారు.